నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 01
ఏప్రిల్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# నిషేధ త్రవ్వకాలపై అధికారులు కొరడా....

**నాలుగు భారీ వాహనాలు సీజ్‌లిఇసుక లోడుతో ఉన్న ఏడు టిప్పర్లు, రెండు ట్రాక్టర్ లను సోమశిల స్టేషన్ కు అప్పగింపు**

**కలెక్టర్ కు నివేదిక**

**డి.టి గిరీష్ , ఆర్.ఐ రమేష్**

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా చేపడుతున్న ఇసుక త్రవ్వకాలపై రెవెన్యూ,సెబ్ అధికారులు కొరడా ఝులిపించారు. నాలుగు భారీ ఎస్కేవేటర్ వాహనాలను అదుపులో తీసుకొని సీజ్ చేసిన సంఘటన అనంతసాగరం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని పడమటి కంభంపాడు పరిధిలోని ఇసుక రీచ్ పై ఆదివారం



డిప్యూటీ తాసిల్దార్ ఎం. గిరీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి. రమేష్ తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో యదేచ్చగా త్రవ్వకాలు చేస్తున్నారన్న ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వారు ఆకస్మిక తనిఖీలు చేశారు. రిచ్ ప్రాంతంలో ఇసుకను తవ్వుతున్న వాహనాలను అదుపులో తీసుకున్నారు. వాటిని సోమశిల పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహనాలను సీజ్ చేశారు.ఇప్పటివరకు నిషేధిత వాహనాలతో త్రవ్వకాలు చేపట్టిన నేపథ్యంలో ప్రభుత్వానికి ఎంత మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది



అన్నది మైనింగ్ ఉన్నతాధికారులు నిర్ణయిస్తారని డిప్యూటీ తాసిల్దార్ గిరీష్ తెలిపారు. అప్పటివరకు వాహనాలు పోలీసుల పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. సాయంత్రం ట్రాక్టర్లు లారీలను కూడా అధికారులు అదుపులో తీసుకోవడం జరిగింది.

**మూడేళ్లుగా ఇదే తంతు....**

పీకే పాడు ఇసుక రిచ్ మైనింగ్ కు

మిగతా 2లో

# నిజాయితీకి మారుపేరు ఆర్యవైశ్యులు.....



**- 44వ డివిజన్‌లో అట్టహాసంగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం**

**డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి**



**నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)** నిజాయితీకి మారుపేరుగా ఆర్యవైశ్యులు నిలుస్తారని మాజీమంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ ఆచారివీధి క్లాత్ మర్చంట్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పొంగూరు నారాయణ, టీడీపీ ఎంపీ

మిగతా 2లో

# ప్రచారంలో రాకెట్ లా దూసుకుపోతున్న కావ్య కృష్ణారెడ్డి.



**బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.**

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో టిడిపి జనసేన బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే కావ్య కృష్ణ రెడ్డి చంద్రబాబు నాయుడు ప్రజా గళం సభ జయప్రదం కావడంతో మరింత ఉత్సాహంతో ప్రచారంలో జెట్ స్పీడ్ లోకావ్య వెళ్ళిపోతున్నారు. ఆదివారం 18, 23 వార్డుల్లో ప్రచార కార్యక్రమంలో అవార్డు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జోరుగా నిర్వహించారు. అక్కడ




ప్రజలు ఆప్యాయంగా కావ్య కృష్ణారెడ్డిని పలకరిస్తూ మీరే మాకు ఎమ్మెల్యేగా కావాలి అని కోరుకుంటున్నారు. ఆ వార్డులో ఉన్న సమస్యలను కావ్యా కృష్ణారెడ్డి దగ్గర దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అవగానే కావలి నియోజకవర్గం లో ఉన్న ప్రతి సమస్య పట్టణంలో ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే కావలి పట్టణంలో చిన్న బిడ్డలను ఆప్యంగా ఎత్తుకొని ముద్దాడుతూ,

విద్యారంగంలో సుదీర్ఘ ప్రస్థానం !
అందరి గుండెల్లో సుస్థిర స్థానం !!



రత్నం విద్యాసంస్థల వ్యవస్థాపకులుగా
మా కుటుంబానికి చారిత్రాత్మక కీర్తినందించిన స్ఫూర్తి ప్రదాత...
శ్రీ కె.వి. రత్నం గారు
మార్చి 20, 2024 బుధవారం స్వర్గస్తులైనారు.
మహోన్నతులైన వారి పవిత్రాత్మకు శాంతి ప్రసాదించమని
భగవంతుని వేడుకుంటున్నాం.
భార్య : కొర్రపాటి పద్మావతి రత్నం

కుమారులు - కోడళ్ళు
కొర్రపాటి వేణుగోపాల్ - రమాదేవి
డా॥ కొర్రపాటి క్రిష్ణకిశోర్ - వాసంతి

మనువళ్ళు - మనువరాళ్ళు
కొర్రపాటి సాయి రోహిత్ - లక్ష్మీ రోహిత
కొర్రపాటి రోషిణి - అంబికా ఈశ్వర్
కొర్రపాటి శివాని

పెద్దకర్మ : తేది 3.4.2024 బుధవారం ఉదయం 10.30 గం॥లకు నెల్లూరు, ముత్తుకూరురోడ్డు, ధనలక్ష్మీపురంలోని రత్నం సి.బి.ఎస్.ఇ. స్కూల్ ప్రాంగణంలో జరుగును. కావున తెలియజేయడమైనది.

# నిజాయితీకి మారుపేరు ఆర్యవైశ్యులు.....

అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. 44వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్, నెల్లూరు పార్లమెంట్ వాణిజ్యవిభాగం అధ్యక్షులు దర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయసమావేశంలో నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్, ఫ్యాన్సీ అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులతో పాటు అధికసంఖ్యలో 44వ డివిజన్ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వేదికపైకి విచ్చేసిన డాక్టర్ పొంగూరు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, టీడీపీ ముఖ్యనేతలకు నిర్వాహకులు బొకేలు అందజేసి, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ముందుగా నారాయణ, వేమిరెడ్డిలు ఆర్యవైశ్యులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. జైవాసవీ మాతా అంటూ నామస్మరణ చేయడంతో ఆత్మీయ సమావేశ ప్రాంతంలో భక్తిపారవశ్యం నెలకొంది.

ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రశాంత వాతావరణం కోరుకుంటారని తెలిపారు. వ్యాపారులు చేసుకుని జీవించే ఆర్యవైశ్యులకు భద్రత, భరోసాతో పాటు ఆర్థికంగా చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ఆదేశాల మేరకు దేశవిదేశాల్లో తిరిగినప్పుడు పలు విషయాలను గమనించానన్నారు. ఆయా దేశాల వారితో సమావేశమైనప్పుడు వారు ప్రధానంగా రెండు విషయాలను ప్రస్తావిస్తారని, వాటిలో ఒకటి ప్రశాంతవాతావరణం గురించి కాగా, రెండవది కేంద్రంతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తారని చెప్పారు. అంతే స్థానికంగా ప్రశాంత వాతావరణం ఉంటే వ్యాపారాలు గానీ, పరిశ్రమలు గానీ, ఫ్యాక్టరీలు గానీ డెవలప్‌మెంట్ జరుగుతాయన్నది జగమెరిగిన సత్యమని తెలిపారు. అయితే గడిచిన ఐదేళ్లుగా ఆంధ్ర రాష్ట్రంలో అలాంటి వాతావరణం కరువైందని విచారం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే డెవలప్‌మెంట్‌తో పాటు ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం వస్తుందని, కానీ ఇక్కడ జరుగుతున్న అరాచక పాలనతో పరిశ్రమలు మరోక ప్రాంతానికి తరలిపోతున్నాయని ఆవేదన చెందారు. తద్వారా రాష్ట్రాభివృద్ధి వెనుకబడిపోతుందన్నారు. అయితే రాష్టంలో అభివృద్ధి జరగలన్న, పథకాలు రావాలన్న చంద్రబాబు మళ్లీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. ఆర్యవైశ్యులను గత టీడీపీ ప్రభుత్వంలో ఎన్నో విధాలా ప్రాధాన్యత ఇచ్చామన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు అండగా నిలిస్తే... ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యలకు అండగా ఉంటామని చెప్పారు. ఇరువర్గాలవారితో మాట్లాడి సర్వోదయ కాలేజి సమస్య పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, సిటీ ఎమ్మెల్యే తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆర్యవైశ్యులను కోరారు. టీడీపీ ప్రభుత్వం రాగానే అటు కేంద్ర, ఇటు రాష్ట్ర నిధులతో నెల్లూరును స్మార్ట్ సిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ఆర్యవైశ్యలు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. ఆర్యవైశ్యులు ప్రధానంగా నీతినిజాయితీగా ఉంటారని, భయం భక్తి కలిగిన వారు ఆర్యవైశు ్యలని కొనియాడారు. తనకు ప్రత్యేకంగా ఆర్యవైశ్యులంటే ప్రత్యేక అభిమానమని చెప్పారు. తాము నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2019 ఎన్నికల్లో అవగాహన లేకపోవడం వల్లనే నారాయణను గెలిపించుకోలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా నారాయణ ఓ సిస్టమ్‌ను ఫాలో అవుతూ రాజకీయాలు చేస్తుంటారని, ఆయన సైలెంట్‌గా ఆపరేట్ చేసే విధానం ప్రత్యర్థులకు భయం పుట్టిస్తుందని చెప్పారు. తామెప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. టీడీపీ ప్రభుత్వం రాగానే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాన్సీ అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ నేతలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ప్రచారంలో రాకెట్ లా దూసుకుపోతున్న కావ్య కృష్ణారెడ్డి.

పెద్ద వయసుల్ని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం ఎంతో సంతోషంగా సందడిగా సాగుతుంది. కావాలని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలుపును కోరుకుంటున్నారని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన నుండి ప్రజలను విముక్తి చేసి మహిళలను అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో నిలవాలని చంద్రబాబు నాయుడు కోరుకుంటున్నారని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని కావలి నియోజకవర్గం నుండి నన్ను ఆశీర్వదించండి. అలాగే నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించమని నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా మీ దీవెనలు, ఆశీర్వాదాలు నిండుగా ఉండాలని ఆయన ప్రతి ఒక్కరిని గడప గడపకి వెళ్లి ప్రజలను ప్రార్థిస్తూఉడడం విశేషం. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 23వ డివిజన్ పడారుపల్లి నుండి 100 మంది వైసీపీలో చేరిక



**నెల్లూరు (మేజర్ న్యూస్ )** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 23 వ డివిజన్ పడారుపల్లి నుండి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో కల్లూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు స్వచ్ఛందంగా వైఎస్ఆర్సీపీలో చేరారు. రూరల్ లో అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం అభినందనీయమని, వారిని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్ననన్నారు. భవిష్యత్తులో వారికి ఎటువంటి కష్టం వచ్చినా తాను అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. 23వ డివిజన్ నుండి పార్టీలో చేరిన వారికి వైఎస్ఆర్సిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనపై ఎంతో నమ్మకం ఉంచి వైఎస్ఆర్సిపి లో చేరేందుకు ముందుకు వచ్చిన వారికి భవిష్యత్తులో ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు.

నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, 23 డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ 2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిళ మొయిల్ల గౌరీ, జెసిఎస్ కన్వీనర్ల మొయిల్ల సురేష్ రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, యనమల మల్లికార్జున్ రెడ్డి, పామూరు మస్తాన్ రెడ్డి, అన్నపరెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

## నిషేధ త్రవ్వకాలపై అధికారులు కొరడా....

అనుమతులు ఉన్నాయి. అయితే యంత్రాలతో కాక ఇసుకను మాన్యువల్ గా లేబర్ సహాయంతో త్రవ్వకాలు చేపట్టి వాహనాలకు నింపాలి. అయితే రీచ్ లోని నాణ్యమైన ఇసుకకు జిల్లాలు, రాష్ట్ర వ్యాప్తంగా మంచి గిరాకీ ఉండటంతో నిర్వాహకులు భారీ అక్రమ దందాకు తెర లేపారు. ఇసుక అక్రమ మాఫియాతో కుమ్మక్కై 18 నుంచి 20 టన్నులకు పైగా ఇసుకను తరలించే సామర్థ్యం గల భారీ టిప్పర్లు, తారాస్ లను రీచ్ వద్ద క్యూ కట్టేలా చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలను గోప్యంగా ఉంచి భారీ యంత్రాలతో త్రవ్వకాలు జరిపి పెన్నా నదిలోని ఇసుకను పెకిలించి వేశారు. ఇలా గత మూడు సంవత్సరాలుగా నిబంధనలకు విరుద్ధంగా దోపిడి సాగింది.

**అధికారులకు తెలియకుండా ఉందా...?**

రిచ్ కు మైనింగ్ అనుమతులు పొందిన నాటి నుంచి ఈ తంతు సాగింది. అయితే వాల్టా యాక్ట్ ప్రకారం త్రవ్వకాలు సాగుతున్నాయా, పంచాయతీకి కట్టాల్సిన రాయల్టీలు నిర్వాహకులు సక్రమంగా చెల్లిస్తున్నారా, మైనింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ప్రాంతంలోని త్రవ్వకాలు చేస్తున్నారా, ప్రభుత్వం ఎన్ని మెట్రిక్ టన్నులకు అనుమతి ఇచ్చింది. వే బిల్లులు సక్రమంగా ఉన్నాయా తదితర విషయాలు మైనింగ్, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులకు తెలియకుండా ఉందా అన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇప్పుడు కొన్ని సంవత్సరాల తరువాత యంత్రాలను ఉపయోగించరాదని తమకు ఇప్పుడే తెలిసిందని చెప్పడం, వాహనాలను సీజ్ చేయడం వింతగా ఉందని సర్వత్ర అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో ఉన్న రెవెన్యూ అధికారులు రీచ్ నిర్వాహకులతో లోపాయ కార ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు అక్రమ త్రవ్వకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉండడంతో వారి గుర్తు పట్టబయలు అయిందని సర్వత్ర అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

**నిరుపేద కూలీల పొట్ట కొట్టారు.**

**(కత్తి పెంచలయ్య, పీకే పాడు గ్రామం)**



భారీ యంత్రాల నిర్వహణతో కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కూలీల పొట్ట కొట్టారని గ్రామవాసి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఖమ్మంపాడు, కమ్మవారిపల్లి, ఉప్పలపాడు గ్రామాలకు చెందిన వెయ్యి మంది దాకా కూలీలు రీచ్ లో పనిచేసే వారు. ప్రస్తుతం వారంతా స్థానికంగా పనులు లేక కూటి కోసం, బ్రతుకు తెరువు కోసం వలస బాట పట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీలు పలుమార్లు తమకు పని కల్పించాలని రీచ్ వద్ద నిరసన తెలిపిన ప్రతిమారు నిర్వాహకులు పోలీసులతో తమను ఇబ్బందులకు గురిచేశారు. కొందరు ఆయా శాఖ అధికారులకు రీచ్ కల్పతరువుగా ఉన్నదని తీవ్ర విమర్శ చేశారు.

ఇకనైనా అధికారులు కూలీలకు పని కనిపించేలా చర్యలు తీసుకొని, వారి వలస బాటల నుండి తిరిగి సొంత గ్రామాలకు వచ్చేలా మనసున్న ఏ మారాజు దృష్టిసాదిస్తారో అని ఆశగా ఎదురుచూస్తున్నారు.ర

## పేదలకు దుస్తులు పంపిణీ.



**ముత్తుకూరు మార్చి 31( మేజర్ న్యూస్)** పేదలకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని ఇండియన్ క్రిస్టియన్ బోర్డ్ ఆదివారం నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఈస్టర్ పర్వదినాన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోర్డు జిల్లా సభ్యురాలు వాణి సొంత ఖర్చులు భరించి కొత్త నిబంధన చర్చి లో ఉన్నటువంటి పేద మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు ఇండియన్ క్రిస్టియన్ బోర్డు జిల్లా మహిళా సభ్యురాలు దాతగా నిర్వహించారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టి ప్రశంసలు పొందారు.. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జి జెర్మియా, పాస్టర్స్ డి ఎస్ పాల్, యేసు రత్నం, ఏలియా, సిహెచ్ ఇమ్మానియల్, తదితరులు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫెలోషిప్ అధ్యక్షులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కరటంపాడులో కోలాహలం గా బాబు ష్యూరిటీ కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మరియు టీడీపీ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ఆదేశాల మేరకు కరటంపాడు పంచాయతీ లో ఆదివారం బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అలాగే ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మెంబర్ గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, గ్రామ సర్పంచ్ పూనుగుంట రేవతి, మాజీ సర్పంచ్ పఠాన్ సాబ్జాన్ ఖాన్,గ్రామ నాయకులు షేక్ ఖాజామొహిద్దీన్, షేక్ మహబూబ్ బాషా, షేక్ నజీర్, సుభహాని, హనీఫ్, పఠాన్ గౌస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.ద

## అభివృద్ధి సాధించింది "ఆనం"

### -చర్చకు సిద్ధం

### -వైసిపి రెబల్ కౌన్సిలర్ "సూరా"



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో, నెల్లూరు జిల్లాలో వేలాదికోట్ల రూపాయల నిధులు సాధించిన అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, ఆత్మకూరు తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిదేనని, ఈవిషయమై చర్చించేందుకు సిద్ధమని, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సిద్ధమా అని స్థానిక మున్సిపల్ వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి సవాల్ విసిరారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు 18900కోట్ల రూపాయలు సాధించి అభివృద్ధి చేసిన నేత ఆనం అని ఆయన పేర్కొన్నారు. అందులో పదవవంతుకూడా అభివృద్ధి చేయలేనిది మేకపాటి కుటుంబమని సూరా పేర్కొన్నారు. నెల్లూరులో ఏసిసుబ్బారెడ్డి మెడికల్‌కాలేజి 362కోట్లతో ఆనం మంజూరు చేయించారని, 105కోట్లతో ఆత్మకూరుకు సోమశిల నుండి తాగు,సాగునీరు సాధించారని, 1600కోట్ల రూపాయలతో ఆనంసంజీవరెడ్డి సోమశిల హైలెవల్‌కెనాల్ సాధించారని, నెల్లూరు నగరానికి సమ్మర్‌స్టోరేజి నిర్మాణానికి 400కోట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజికి 105కోట్లు సాధించారని, ఇలా చెప్పుకోవాలంటే చాంతాడంత అభివృద్ధి నిధుల జాబితా ఉందని, ఆత్మకూరు నియోజకవర్గంలో, ఉమ్మడి నెల్లూరుజిల్లాలో ఆనం రామనారాయణరెడ్డి సాధించిన అభివృద్ధిపనులు కన్పిస్తుంటాయని సూరా భాస్కరరెడ్డి పేర్కొంటూ ఈఅంశాలను చర్చించేందుకు తాను సిద్ధమేనని పేర్కొన్నారు.

## అన్నివర్గాల అభ్యున్నతికి జగనన్న కృషి -ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** రాష్ట్రంలో అన్నివర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, సంక్షేమాభివృద్ధి అజెండా భావిస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని 3,4,5 వార్డుల్లో ఆయన తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకొని మరిన్ని ప్రయోజనాలు పొందాలని ఆయన ప్రజలను కోరారు. 5వవార్డులో సంక్షేమాభివృద్ధికి 5.4కోట్ల రూపాయలు అందించిన జగన్మోహన్‌రెడ్డి 55మందికి జగనన్నలేఅవుట్‌లో ఇంటిస్థలాలిచ్చారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు మహిళలు ఆయనకు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిచైర్మెన్, మాజీ శాసనమండలిసభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, బిఎస్ఆర్‌చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, యువపారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, కౌన్సిలర్లు కోడూరు కౌసల్యమ్మ, షేక్ మహబూబ్‌బాషా ,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో ముస్లింయువత వైసిపిలో చేరిక



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఆయన సమక్షంలో ఆదివారం ముస్లింయువత వైసిపిలో చేరారు. ఎల్ఆర్‌పల్లి ముస్లింయూత్ ప్రతినిధి షేక్ ఫయాజ్ ఆధ్వర్యంలో దాదాపు50మంది యువకులు వైసిపిలో చేరారు. వారందరికి విక్రమ్‌రెడ్డి పార్టీకండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డితోపాటు మాజీ జెడ్పిచైర్మెన్, మాజీ శాసనమండలి సభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, యువపారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్,జిల్లా వైసిపియువజనవిభాగం ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "ఆనం"కు ఓటు -అభివృద్ధికి చోటు

### -పాలనాదక్షుడు చంద్రబాబు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాకామాత్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి గెలిపించాలని, ఆయనకు వేసే ఓటు అభివృద్ధికి చోటు అని, ఆయన ఆత్మకూరు అభివృద్ధిప్రధాత అని ఆత్మకూరుపట్టణంలోని టిడిపి బిసి నాయకుడు దాసరి మధుసూధనరావు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక 4వవార్డుపరిధిలో బాబుష్యూరిటి–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శని, ఆదివారాల్లో ముమ్మరంగా ఇంటింటా పర్యటించారు. తెలుగుదేశం కరపత్రాలను అందరికీ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ళలో అభివృద్ధి పడేకేసిందని, గతంలో ఐదేళ్ళు శాసనసభ్యులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన రామనారాయణరెడ్డి ప్రగతిని పరుగులు తీయించారని, నియోజకవర్గ చరిత్రలో ఎవరూ సాధించలేని అభివృద్ధి ఆనం సాధించారని, ఆయన ఆత్మకూరు అభివృద్ధి ప్రదాతగా నిలిచారని మధుసూధనరావు పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పాలనాదక్షుడని, అపార అనుభవశాలిఅని, అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాధించిన, సాధించగలిగే నేత అని మధుసూధనరావు పేర్కొన్నారు. అందరూ ఆత్మకూరు అభివృద్ధిని ఆకాంక్షించాలని, ఆనంకు ఓట్లేసి అఖంఢవిజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటీ గతంలో ఆనం హయాంలో అనూహ్యంగా అభివృద్ధిచెందిందని, మళ్ళీ అలాంటి అభివృద్ధి జరగాలంటే అందరూ ఆయనను ఆశీర్వదించాలని, ఆదరించాలని, ఓట్లేయాలని మధు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, దాసరి బాలకృష్ణ, డి.ధనుంజయ, చంటి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంమైనార్టీలకు తొలి ప్రాధాన్యత ఇచ్చింది టీడీపీ హయాంలోనే...

**- కేపీఆర్ కళ్యాణమండపంలో జరిగిన ఇఫ్తార్‌విందులో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- బారాషహీద్ దర్గాను అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాలు మొదలుపెట్టాం**

**- అబ్దుల్అజీజ్, కోటంరెడ్డిలతో కలిసి ఇఫ్తార్ విందుకు హాజరైన డాక్టర్ పొంగూరు నారాయణ**

**- ప్రత్యేక ప్రార్ధనలు చేసి ముస్లీంసోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేసిన నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** ముస్లీంమైనార్టీలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి... వారి సంక్షేమం కోసం అన్నీ విధాలా ఆదుకుంది టీడీపీ ప్రభుత్వహయాంలోనేనని మాజీ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గుర్తుచేశారు. నెల్లూరు మైపాడుగేట్‌సెంటర్‌లోని కేపీఆర్ కళ్యాణమండపంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టీడీపీ ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి నారాయణ హాజరయ్యారు. నారాయణకు వారు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ముస్లీంసోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ముస్లీంసోదరులకు నారాయణ స్వయంగా ఆహారపదార్ధాలు తినిపించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముస్లీంసోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ నెలలో వారు కఠిన నియమాలు పాటిస్తూ ఉపవాస దీక్షలు చేయడంతో పాటు దానధర్మాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. నగర నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లలో ముస్లీంసోదరులకు టీడీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని చెప్పారు. టీడీపీ హయాంలో మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అమలు చేశామన్నారు. మేయర్‌గా అబ్దుల్ అజీజ్ ఉన్న సమయంలో నిరుపేదలను అన్నీ విధాలా ఆదుకున్నామని తెలిపారు. హిమామ్ మౌజన్లకు ఎన్‌డీఏ ప్రభుత్వంతో కలిసే టీడీపీ హయాంలో జీతాలు ఇవ్వడం గొప్పవిషయమన్నారు. నిరుపేదలు ఆనందంగా పండుగా చేసుకునేందుకు రంజాన్ తోఫా అమలు చేసింది కూడా టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. ముస్లీమ్‌లంటే చంద్రబాబుకు ఓ కమిట్‌మెంట్ అని తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లికానుక, మసీదులకు మరమ్మతులకు విరివిగా నిధులు మంజూరు చేశారన్నారు. ప్రజలకు ఏమి చేయాలో సంపూర్ణ విజన్ ఉన్న నేతలు చంద్రబాబు, నారాయణ అని కొనియాడారు. నారాయణ చేసిన అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తే వారికి మాత్రం కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నెల్లూరు అన్నీ విధాలా అభివృద్ధి చేసేంది నారాయణేనని చెప్పారు. నారాయణ లెక్కలు వేసే ముందు మీ లెక్కలు చూసుకోవాలని అబ్దుల్ అజీజ్ హితవుపలికారు. వైసీపీ శ్రేణులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధులతో పాటు అధికసంఖ్యలో మైనార్టీ నాయకులు, ముస్లీంసోదరులు పాల్గొన్నారు.

## కరటంపాడులో కోలాహలం గా బాబు షూరిటీ కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మరియు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ఆదేశాల మేరకు కరటంపాడు పంచాయతీ లో ఆదివారం బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అలాగే ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మెంబర్ గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, గ్రామ సర్పంచ్ పూనుగుంట రేవతి, మాజీ సర్పంచ్ పఠాన్ సాబ్జాన్ ఖాన్, గ్రామ నాయకులు షేక్ ఖాజామొహిద్దీన్, షేక్ మహబూబ్ బాషా, షేక్ నజీర్, సుభహాని, హనీఫ్, పఠాన్ గౌస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.ద

## అభివృద్ధి సాధించింది "ఆనం"

### -చర్చకు సిద్ధం

### -వైసిపి రెబల్ కౌన్సిలర్ "సూరా"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో, నెల్లూరు జిల్లాలో వేలాదికోట్ల రూపాయల నిధులు సాధించిన అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, ఆత్మకూరు తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిదేనని, ఈవిషయమై చర్చించేందుకు సిద్ధమని, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సిద్ధమా అని స్థానిక మున్సిపల్ వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి సవాల్ విసిరారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు 18900కోట్ల రూపాయలు సాధించి అభివృద్ధి చేసిన నేత ఆనం అని ఆయన పేర్కొన్నారు. అందులో పదవవంతుకూడా అభివృద్ధి చేయలేనిది మేకపాటి కుటుంబమని సూరా పేర్కొన్నారు. నెల్లూరులో ఏసిసుబ్బారెడ్డి మెడికల్‌కాలేజి 362కోట్లతో ఆనం మంజూరు చేయించారని, 105కోట్లతో ఆత్మకూరుకు సోమశిల నుండి తాగు,సాగునీరు సాధించారని, 1600కోట్ల రూపాయలతో ఆనంసంజీవరెడ్డి సోమశిల హైలెవల్‌కెనాల్ సాధించారని, నెల్లూరు నగరానికి సమ్మర్‌స్టోరేజి నిర్మాణానికి 400కోట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజికి 105కోట్లు సాధించారని, ఇలా చెప్పుకోవాలంటే చాంతాడంత అభివృద్ధి నిధుల జాబితా ఉందని, ఆత్మకూరు నియోజకవర్గంలో, ఉమ్మడి నెల్లూరుజిల్లాలో ఆనం రామనారాయణరెడ్డి సాధించిన అభివృద్ధిపనులు కన్పిస్తుంటాయని సూరా భాస్కరరెడ్డి పేర్కొంటూ ఈఅంశాలను చర్చించేందుకు తాను సిద్ధమేనని పేర్కొన్నారు.

## అన్నివర్గాల అభ్యున్నతికి జగనన్న కృషి -ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అన్నివర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, సంక్షేమాభివృద్ధి అజెండా భావిస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని 3,4,5 వార్డుల్లో ఆయన తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకొని మరిన్ని ప్రయోజనాలు పొందాలని ఆయన ప్రజలను కోరారు. 5వవార్డులో సంక్షేమాభివృద్ధికి 5.4కోట్ల రూపాయలు అందించిన జగన్మోహన్‌రెడ్డి 55మందికి జగనన్నలేఅవుట్‌లో ఇంటిస్థలాలిచ్చారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు మహిళలు ఆయనకు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిచైర్మెన్, మాజీ శాసనమండలిసభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, బిఎస్‌ఆర్‌చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, యువపారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, కౌన్సిలర్లు కోడూరు కౌసల్యమ్మ, షేక్ మహబూబ్‌బాషా ,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో ముస్లింయువత వైసిపిలో చేరిక



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఆయన సమక్షంలో ఆదివారం ముస్లింయువత వైసిపిలో చేరారు. ఎల్‌ఆర్‌పల్లి ముస్లింయూత్ ప్రతినిధి షేక్ ఫయాజ్ ఆధ్వర్యంలో దాదాపు50మంది యువకులు వైసిపిలో చేరారు. వారందరికి విక్రమ్‌రెడ్డి పార్టీకండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డితోపాటు మాజీ జెడ్పిచైర్మెన్, మాజీ శాసనమండలి సభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, బిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, యువపారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్,జిల్లా వైసిపియువజనవిభాగం ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "ఆనం"కు ఓటు -అభివృద్ధికి చోటు

### -పాలనాదక్షుడు చంద్రబాబు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాకామాత్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి గెలిపించాలని, ఆయనకు వేసే ఓటు అభివృద్ధికి చోటు అని, ఆయన ఆత్మకూరు అభివృద్ధిప్రధాత అని ఆత్మకూరుపట్టణంలోని టిడిపి బిసి నాయకుడు దాసరి మధుసూధనరావు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక 4వవార్డుపరిధిలో బాబుష్యూరిటి–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శని, ఆదివారాల్లో ముమ్మరంగా ఇంటింటా పర్యటించారు. తెలుగుదేశం కరపత్రాలను అందరికీ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ళలో అభివృద్ధి పడకేసిందని, గతంలో ఐదేళ్ళు శాసనసభ్యులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన రామనారాయణరెడ్డి ప్రగతిని పరుగులు తీయించారని, నియోజకవర్గ చరిత్రలో ఎవరూ సాధించలేని అభివృద్ధి ఆనం సాధించారని, ఆయన ఆత్మకూరు అభివృద్ధి ప్రదాతగా నిలిచారని మధుసూధనరావు పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పాలనాదక్షుడని, అపార అనుభవశాలిఅని, అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాధించిన, సాధించగలిగే నేత అని మధుసూధనరావు పేర్కొన్నారు. అందరూ ఆత్మకూరు అభివృద్ధిని ఆకాంక్షించాలని, ఆనంకు ఓట్లేసి అఖండవిజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటీ గతంలో ఆనం హయాంలో అనూహ్యంగా అభివృద్ధిచెందిందని, మళ్ళీ అలాంటి అభివృద్ధి జరగాలంటే అందరూ ఆయనను ఆశీర్వదించాలని, ఆదరించాలని, ఓట్లేయాలని మధు కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, దాసరి బాలకృష్ణ, డి.ధనుంజయ, చంటి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంమైనార్టీలకు తొలి ప్రాధాన్యత ఇచ్చింది టీడీపీ హయాంలోనే...

**- కేపీఆర్ కళ్యాణమండపంలో జరిగిన ఇఫ్తార్‌విందులో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- బారాషహీద్ దర్గాను అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాలు మొదలుపెట్టాం**

**- అబ్దుల్‌అజీజ్, కోటంరెడ్డిలతో కలిసి ఇఫ్తార్ విందుకు హాజరైన డాక్టర్ పొంగూరు నారాయణ**

**- ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లీంసోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేసిన నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** ముస్లీంమైనార్టీలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి... వారి సంక్షేమం కోసం అన్నీ విధాలా ఆదుకుంది టీడీపీ ప్రభుత్వహయాంలోనేనని మాజీ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గుర్తుచేశారు. నెల్లూరు మైపాడుగేట్‌సెంటర్‌లోని కేపీఆర్ కళ్యాణమండపంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టీడీపీ ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి నారాయణ హాజరయ్యారు. నారాయణకు వారు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలతో సత్కరించారు. అనంతరం ముస్లీంసోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ముస్లీంసోదరులకు నారాయణ స్వయంగా ఆహారపదార్థాలు తినిపించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముస్లీంసోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ నెలలో వారు కఠిన నియమాలు పాటిస్తూ ఉపవాస దీక్షలు చేయడంతో పాటు దానధర్మాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. నగర నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లలో ముస్లీంసోదరులకు టీడీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని చెప్పారు. టీడీపీ హయాంలో మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అమలు చేశామన్నారు. మేయర్‌గా అబ్దుల్ అజీజ్ ఉన్న సమయంలో నిరుపేదలను అన్నీ విధాలా ఆదుకున్నామని తెలిపారు. హిమామ్ మౌజన్లకు ఎన్‌డీఏ ప్రభుత్వంతో కలిసే టీడీపీ హయాంలో జీతాలు ఇవ్వడం గొప్పవిషయమన్నారు. నిరుపేదలు ఆనందంగా పండుగా చేసుకునేందుకు రంజాన్ తోఫా అమలు చేసింది కూడా టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. ముస్లీమ్‌లంటే చంద్రబాబుకు ఓ కమిట్‌మెంట్ అని తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లికానుక, మసీదులకు మరమ్మతులకు విరివిగా నిధులు మంజూరు చేశారన్నారు. ప్రజలకు ఏమి చేయాలో సంపూర్ణ విజన్ ఉన్న నేతలు చంద్రబాబు, నారాయణ అని కొనియాడారు. నారాయణ చేసిన అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తే వారికి మాత్రం కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నెల్లూరు అన్నీ విధాలా అభివృద్ధి చేసేంది నారాయణేనని చెప్పారు. నారాయణ లెక్కలు వేసే ముందు మీ లెక్కలు చూసుకోవాలని అబ్దుల్ అజీజ్ హితవుపలికారు. వైసీపీ శ్రేణులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధులతో పాటు అధికసంఖ్యలో మైనార్టీ నాయకులు, ముస్లీంసోదరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కావాలంటే వైసీపీకి ఓటు వేయండి

## 33వ డివిజన్లో ఆదాల హిమబిందు ఎన్నికల ప్రచారం



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి వలనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరిస్తున్నారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నేతాజీ నగర్ లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నిర్వహించారు. ఇంటింటా ఎన్నికల ప్రచార పర్వములో దూసుకుపోతున్న ఆదాల హిమబిందును స్థానిక ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారు.

33వ డివిజన్లో ఇంటింటా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆదాల హిమబిందు సమక్షంలో డివిజన్ ఇంచార్జి మేఘనాథ్ సింగ్ ఆధ్వర్యంలో 30 మంది మహిళలు వైఎస్ఆర్ సీపీలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ వారిని వైసీపీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నానని ఆదాల హిమబిందు చెప్పారు. తన తండ్రి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఎంతగానో ఆదరిస్తున్న నెల్లూరు రూరల్ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఆదాల హిమబిందు తెలిపారు. ఈ సందర్భంగా నల్ల తంబీ మేరీ, సిమోను, శ్రీదేవమ్మ, రంగనాయకమ్మా, లక్ష్మి, ప్రేమ్, వాసు, వెంకటేష్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డివిజన్ ముఖ్య నాయకులు అశోక్ దాసు, మోషే, వెంకటేశ్వర్లు, పవన్, శ్రీను, అశోక్, తదితరులు మైనారిటీ నాయకులు, షమీమ్ భాయ్ , ముజమిళ్ కాజా, ఇర్షాద్, తదితలతో పాటు ఏపీ స్టేట్ ఎమ్మెస్ఎమ్ఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, క్లస్టర్-1 ముడియాల రామిరెడ్డి, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, వై శ్రీనివాసులు రెడ్డి, పాశం వెంకటేష్ స్థానికనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మిస్తాం.

### సాగునీటి ప్రాజక్టులు పూర్తి చేసి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేస్తాం
### ఇండస్ట్రియల్ స్పెషల్ ఎకనామిక్ జోన్ తో అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు
### నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో, త్వరలో ఇంటింటికీ మేనిఫెస్టో పంపిణీ
### నెల్లూరు వైఎస్ఆర్ సిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి



**దగదర్తి మేజర్ న్యూస్:-** దగదర్తిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్ పోర్టు నిర్మాణం చేపడతామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు . ఈ మేరకు ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దగదర్తి మండలం వెలిపోడు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, ఇతర ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ దగదర్తి ఎయిర్ పోర్టులో సరుకు రవాణా కొరకు ప్రత్యేక కార్గో సర్వీస్, ఎయిర్ క్రాఫ్ట్ రిపేర్ సదుపాయాలు ఏర్పాటు చేసి హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు దీటుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. 2018లో దగదర్తి ఎయిర్ పోర్టుకు చంద్రబాబు స్థాపన చేశాడని అనంతరం వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక దాని నిర్మాణం చేపట్టకుండా చంద్రబాబుకు సంబంధించిన ఎయిర్ పోర్టు కాంట్రాక్టర్లు అడ్డుపడ్డారని అన్నారు. ప్రస్తుతం ఎయిర్ పోర్టుకు సంబంధించి భూసేకరణ, ఇతర సమస్యలు పరిష్కరించుకున్నామని, 2024లో అధికారంలోకి వచ్చిన తరువాత ఎయిర్ పోర్టు నిర్మాణం తప్పక చేపడతామని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నామని అన్నారు. దగ్గర్లో రామాయపట్నం పోర్టు ఇప్పటికే నిర్మాణం పూర్తి కాగా మరోవైపు విమానాశ్రయం నిర్మాణం కానుండడంతో అనుబంధ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పడతాయని అన్నారు. కావలిలో ఇండస్ట్రియల్ స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కావలికి రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు. మరోవైపు సాగునీటి ప్రాజక్టులు ముంగమూరు కెనాల్ (సీఎం కెనాల్), దగదర్తి రాచర్ల పాడు కెనాల్ (డీఆర్ కెనాల్) పూర్తి చేసి కావలి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. భవిష్యత్ లో కావలి రూపురేఖలు మారనున్నాయని, నెల్లూరు నగరానికి ధీటుగా కావలి అభివృద్ధి చెందుతుందని అన్నారు. దగదర్తి-బుచ్చిరెడ్డిపాలెం రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు.

**నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో**

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించామని, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఇంటికీ మేనిఫెస్టో పంపిణీ చేస్తామని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తామని అన్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, రాష్ట్రంలో 87 శాతం గృహాలకు ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరిందని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమానికి దీటుగా అభివృద్ధి చేశామని అన్నారు. రానున్న ఐదేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంపీగా తననూ, ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తాను నెల్లూరులో పుట్టానని, నెల్లూరులో పెరిగానని, ఇక్కడే విద్యాభ్యాసం చేశానని, ఈ ప్రాంతం గురించి, ఈ ప్రాంత ప్రజల మనోభావాల గురించి క్షుణ్ణంగా తెలుసునని అన్నారు. తాను ఎల్లవేళలా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నానని అన్నారు.

కావలి నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందించి పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. పేదలకు మెరుగైన విద్య, వైద్యం అందించారని, ప్రతి గ్రామంలో సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు ప్రజలు ముంగిటకే తెచ్చారని అన్నారు. గత చంద్రబాబు నాయుడు పరిపాలనతో , నేడు జగన్మోహన్ రెడ్డి పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్రంలో కావలి నియోజక వర్గాన్ని అబివృద్ధిలో ముందువరుసలో నిలబెడతామని అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు పాల్గొన్నారు. అంతకు ముందు సున్నం బట్టి వద్ద విజయసాయి రెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలకి అక్కడి నుంచి వెలిపోడు జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో విజయసాయి రెడ్డి స్వయంగా బైక్ నడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్ధులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

**పార్టీకి కార్యకర్తలే వెన్నెముక**

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక లాంటివారని, సామాజిక సమన్యాయం సిద్ధాంతంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నికులాలు, మతాల, వర్గాల వారికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అబివృద్ధి చెందేందుకు అవకాశాలు కల్పించిందని విజయసాయి రెడ్డి అన్నారు. పదవుల్లో పార్టీ కేడర్ కు సైతం ప్రాధాన్యత దక్కిందని అన్నారు. పార్టీ కేడర్ కు తాము ఎల్లవేళలా అందుబాటుటో ఉంటామని, మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. భవిష్యత్ లో కావలి అబివృద్ధితో రూపురేఖలు మారిపోనున్నాయని, ఈ మేరకు జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో దగదర్తి మండల కన్వీనర్ తాళ్లూరు ప్రసాదనాయుడు, మహేష్ నాయుడు,జెసిఎస్ మండల కన్వీనర్ అనిల్ కుమార్ రెడ్డి,తిరుపతయ్య పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**వింజమూరు మేజర్ న్యూస్** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి వింజమూరు పట్టణంలోని తాడిచెట్ల కాలేశా నివాసంలో ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదరులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఎంతో భక్తితో ఉపవాసదీక్షలను చేస్తుంటారని, ఉపవాసదీక్షలు ఉన్న వారి తో కలిసి ఇలా ఇఫ్తార్ విందును పంచుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మిగిలిన ఉపవాసదీక్షలను కూడా ముస్లీం సోదరులు ఇదే విధంగా పూర్తి చేసి రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట మైనారిటి మత పెద్దలు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి గణపవరం రమేష్ రెడ్డి మద్దూరి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాజీ ఏఎంసి ఛైర్మన్ అలీ అహ్మద్, తాటి చెట్ల కాలేశా, కర్నాటి ప్రభాకర్ రెడ్డి, ఆనంగి రమణయ్య, ఆనంగి రాజేష్, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, పల్లాల ప్రసాద్ రెడ్డి ,పల్లాల కొండారెడ్డి, రేవునూరి శ్రీనివాసరెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, పాలూరు మాలద్రి రెడ్డి,

గణపం రమేష్ రెడ్డి, షేక్ రఫీ, నజీర్ భాష, లెక్కల సుధాకర్ రెడ్డి, లెక్కల శ్రీనివాసులు రెడ్డి అంకినపల్లి నరసింహారెడ్డి, వంశి, ఆనికి సురేష్, కే వెంకట్ రెడ్డి, అబ్దుల్ సలాం, కరీం, ఎస్ మధు, తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ ను గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తా... లిటీడీపీ అభ్యర్థి కురుకొండ్ల సాయి లక్ష్మి ప్రియా





**కలువాయి (మేజర్ న్యూస్** )టీడీపీ ను గెలిపిస్తే మీ ఊరి సమస్యలను పరిష్కరిస్తానని వేంకటగిరి టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల సాయి లక్ష్మి ప్రియా హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా ప్రకటించిన తర్వాత మండలంలోని నూకనపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు.గ్రామస్తులు మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు . గజమాలతో సత్కరించారు. అనంతరం గ్రామ మహిళలతో మాట్లాడుతూ సమస్యల గురించి చర్చించారు. నీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రజలు చెప్పగానే తనను గెలిపిస్తే నీటి సమస్య,రోడ్డు సమస్యలు వెంటనే తీరుస్తారని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి,శీను, ఆధ్వర్యంలో బీసీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని, పార్టీ కండువాలు కప్పుకొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గోనుగుంట్ల వెంకటేశ్వర్ నాయుడు. క్లస్టర్ ఇంచార్జిలు గడ్డం కిషోర్ రెడ్డి, జగదల్ నాయుడు, కార్యదర్శి సోమయ్య, యూనిట్ ఇంచార్జ్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, భూతి ఇంచార్జ్ కండే ప్రసాద్ యాదవ్, గ్రామ నాయకులు కృష్ణయ్య, సుభాని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి నేత కుమారుడు జన్మదిన వేడుకలు

### - రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల హనుమంతరావు (మంతు)



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని 15వ డివిజన్ లోని బాలాజీ నగర్ లోని ఆ ప్రాంత ఎన్ టీం మెంబర్ వెంకారెడ్డి కుమారుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక 15 డిసెంబర్ ఉన్న టిడిపి కార్యాలయంలో జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ఆకుల హనుమంతరావు (మంత్) పాల్గొన్నారు. వెంకారెడ్డి కుమారుడి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. వెన్కా రెడ్డి కుమారుడు ఆయుష ఆరోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ ప్రార్ధనల్లో పాల్గొన్న మేకపాటి



**ఉదయగిరిమేజర్ న్యూస్.**పట్టణంలోని బర్డిట్ మెమోరిల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ డే సందర్భంగా జరిగిన ప్రార్ధనల్లో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి. రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన క్రైస్తవసోదరులకు ముందుగా ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు క్రీస్తుమార్గంలో నడచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్లు అక్కి భాస్కరరెడ్డి, మూలే. సుబ్బారెడ్డి, నాయకులు మూలే అక్కులరెడ్డి, ఎం.తిరుపతి రెడ్డి, ఎల్.అశోక్ కుమార్, ఎంఏ. సలీం తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు గడువు పెంపు.

**ఉదయగిరిమేజర్ న్యూస్.**ఏపీ గురుకుల విద్యాలయాలసంస్థ గుంటూరువారిచే నిర్వహిస్తున్న ఏపీ గురుకుల పాఠ శాలలు, కళాశాలల్లో ప్రవేశాలు పొందేందుకు గడవును ఏప్రియల్ 5వ తేదివరకు పొడగించడమైనదని. జిల్లా గురుకులవిద్యాలయాల కన్వీసర్ జి. మురళీకృష్ణ ఆదివారం విలేకర్లకు తెలిపారు. 2024-2025 విద్యాసంవత్సరానికి 5వ తరగతిమరియు 6,7,8 తరగతుల్లో మిగిలివున్న ఖాళీలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు అర్హులైన ఆసక్తికలిగిన అభ్యర్థులు సూచించిన వైబ్సైట్లో దరఖాస్తులు దాఖలు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రియల్ 25వ తేదిన వుంటుందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8712625045 నెంబరును సంప్రదించ వచ్చు న్నారు.

# బీద మస్తాన్ రావు ఆధ్వర్యములో వై ఎస్ ఆర్ పార్టీ తరపున ప్రచారం

## - నూరుబాషా సంఘము జిల్లా అధ్యక్షులు - షేక్ సలీమ్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:** నెల్లూరు పార్లమెంట్ వై ఎస్ ఆర్ పార్టీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి , రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు , నెల్లూరు జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ని కలసి తమ మద్దతు తెలియచేసిన నూరుబాషా సంఘము జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డి. మస్తానమ్మ , జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్ , యూత్ నాయకులు షరీఫ్ , నెల్లూరు జిల్లా లో దాదాపు 120000 మంది నూరుబాషా లు ఉన్నారని , నూరుబాషల అభివృద్ధికి నిరంతరం తన సహాయ సహకారములు అందిస్తున్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు నేత్రిత్వం లో జిల్లా లో ఉన్న నూరుబాష్ ( దూదేకుల ) కులస్తులు అందరు కలసి కట్టుగా ఎన్నికలలో పనిచేస్తామని , పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి ని , ఉమ్మడి నెల్లూరు జిల్లా లో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించుకొనేలా కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ తెలిపారు .

# పంగిలి లో కురుగొండ్ల సాయిలక్ష్మిప్రియ ప్రచారం



**రాపూరు మేజర్ న్యూస్:**రాపూరు మండలం పంగిలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల సాయి లక్ష్మి ప్రియ ఎన్నికల ప్రచారంలో లో భాగంగా గడపగడపకు తిరిగారు. తనకు ఓట్లేసి గెలిపించాలని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు సీఎం అయితే రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని తెలుగుదేశం పార్టీగెలుపు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం రాష్ట్రానికి ఎంతైనా ఉందన్ని గాడి తప్పిన పరిపాలన మరల సక్రమంగా నడవాలంటే తెలుగుదేశాన్ని ఆదరించండిని ఆమె ప్రజలను కోరారు. వివిధ సమస్యలపై ప్రజలు తన దృష్టి తీసుకొచ్చిన సమస్యలను డైరీలో రాసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాపూరు మండల అధ్యక్షులు, దందోలు వెంకటేశ్వర్ రెడ్డి, జనసేన వీర మహిళ కొండాపురం కస్తూరి, జనసేన నాయకులు వేమయ్య శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరేస్తాం



## తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల

**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడుస్తామని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విశ్వాసం వ్యక్తం చేశారు ఆదివారం స్థానిక కాకర్ల ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వింజమూరులో శుక్రవారం తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం పేరుతో నిర్వహించిన రోడ్ షో బహిరంగ సభ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించిన తెలుగుదేశం కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు జన సైనికులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా రాష్ట్రంలో ప్రస్తుతం అవినీతి అరాచకం ప్రబలిందని దానిని అంతమొందించేందుకు అధినేత చంద్రబాబు బిజెపి జనసేన లతో పొత్తు కుదుర్చుకున్నారని దీంతో రాష్ట్రానికి మేలు చేకూరుతుందన్నారు రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన మహిళలకు సాధికారిక రైతన్నలకు ఆర్థిక సహాయం చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారన్నారు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు తగిన విధంగా కృషి చేస్తారన్నారు చంద్రబాబు రాష్ట్రాన్ని రాతియగం నుండి స్వర్ణ యుగం వరకు తీసుకురాగా ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆది యుగానికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు ఈ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ఒక డ్రైవర్ గా పని చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలియజేశారు అన్నారు 20 40 ప్రణాళికను అమలు చేసే నాయకుడు చంద్రబాబు అని స్కిల్ డెవలప్మెంట్ వైపు యువతను మళ్లించేందుకు వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు ఆలోచనతో ఉన్నట్లు తెలిపారు నాడు చంద్రబాబు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అనేక పథకాలను అన్న క్యాంటీన్ వాటర్ ప్లాంట్లను కూడా నిర్వహించలేక మూలన పడేసారన్నారు ఎంతోమందికి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను కనుమరుగు చేశారని తెలిపారు బిజెపి ఉదయగిరి కన్వీనర్ కదిరి వెంకట రంగారావు మాట్లాడుతూ వింజమూరు ప్రాంతానికి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు రావడం శుభ పరిణామం అని ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విజయం సాధించడం తథ్యమని తెలిపారు కార్యక్రమాన్ని తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని వారందరికీ అభినందనలు తెలిపారు జనసేన ఉదయగిరి నియోజకవర్గ పిఓసి పిఓసి మాట్లాడుతూ జనసేన జన సైనికులు తెలుగుదేశం అభ్యర్థి అయిన ఆకర్ల సురేష్ విజయానికి వీర సైనికులు లాగా కృషి చేస్తున్నారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు కోటపై ఉమ్మడి అభ్యర్థి కాకల సురేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా ఎగరేస్తామని తెలిపారు

## 13వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జిఎండి.ఖలీల్అహ్మద్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్అహ్మద్ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డి, ఎమ్మెల్సీ వై.ఎస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ఇంటింటికి వెళ్ళి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఇవి కొనసాగాలంటే మరోసారి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీని బలపరిచి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరినీ అభ్యర్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ని మళ్ళీ ఆశీర్వదించండి

**వరికుంటపాడు మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో మళ్ళీ జగనన్నని ఆదరించి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోరారు. వరికుంటపాడు మండల కనియం పాడు , రామదేవులపాడు గ్రామాలలో ఆదివారం విజయ సంకల్ప యాత్ర నిర్వహించగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నేనన్నారు. రాష్ట్రంలో గ్రామ సచివాలయలు ఏర్పాటుచేసి వాటి ద్వారా సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు చేరువయ్యాలా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను గమనించి రానున్న ఎన్నికలలో మళ్ళీ జగనన్నని ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో నెల్లూరులో పార్లమెంటు సభ్యులుగా విజయ సాయి రెడ్డి ని నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్, వైస్ ఎంపీపీ చంచల మధు,మాజీ ఉదయగిరి మార్కెట్ చైర్మన్ షేక్ అలీ అహ్మద్ ,మండల కన్వీనర్ మండలపు తిరుపతినాయుడు, మాజీ ఉదయగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు,



సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పోలుబోయిన మల్లికార్జున, మాజీ సొసైటీ డైరెక్టర్ జక్కం శ్రీనివాసులురెడ్డి, మహిళా అధ్యక్షురాలు బత్తిని కొండమ్మ, వైసీపీ నాయకులు రేగుల గడ్డల బంగారు బాబు,గుర్రం భాస్కర్ రెడ్డి, మేకల పోలయ్య,కొండేపోగు కిషోర్ బాబు, రాయవరపు మధు, చెన్నా రాయుడు, చెన్నకేశవులు, నెలటూరి నాగరాజు,అంబటి రాజేష్ ,సర్పంచులు, ఎంపీటీసీలు,వైయస్సార్సిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి భారీ చేరికలు

**విడవలూరు మేజర్ న్యూస్.** విడలూరు మండలంలోని అలాగానిపాడు గ్రామానికి చెందిన దాదాపు 60 వైసిపి కుటుంబాలు ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేసి నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పుట్టిన గ్రామంలో ఇంతమంది తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సుందరయ్య రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ఎంతో ప్రజాసేవ చేశాడని ఆయన కొనియాడారు. పుచ్చలపల్లి సుందరయ్య తమకు బంధువని సుందరయ్య రామచంద్ర రెడ్డి ప్రజా వైద్యశాల ద్వారా నెల్లూరు జిల్లాకు ఎంతో పేరు తెచ్చారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య పుట్టి దేశానికి రాష్ట్రానికి నెల్లూరు జిల్లాకు ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చారని, గ్రామానికి తాను రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆమె తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైతులకు రెండు లక్షల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వృద్ధులకు 4,000 పెన్షన్ ఇస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి



ఎమ్మెల్యేగా తనను ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి విజయభాను రెడ్డి, బెజవాడ జగదీష్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, ప్రజలు పాలుగోన్నారు

# అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

### ప్రశాంతమ్మ, వేమిరెడ్డిని గెలిపించుకుంటాం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** కూటమి తరపున పోటీ చేస్తున్న నాయకుల గెలుపుకు తెలుగుదేశం బిజెపి జనసేన కృషి చేస్తుందని కూటమి సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం టిడిపి జనసేన బిజెపి లకు చెందిన కూటమి నాయకులు నగర పంచాయతీలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఐ శేషయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం తామంతా పని చేస్తామని పునరుత్కాటించారు. బత్తల హరికృష్ణ మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ప్రజల వద్ద నుండి మంచి మద్దతు లభిస్తోందన్నారు. ఆమెను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎటువంటి అవినీతికి తావుయని సేవా మార్గంగా పనిచేసే వేమిరెడ్డి దంపతులు వైపే ప్రజలు చూస్తున్నారన్నారు. రాజకీయాల్లోకి రాకముందు నుంచే రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు. నెల్లూరు నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో దిగి తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేయడం జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. ఏ అధికారం లేనప్పుడే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అమృతధార పథకం ద్వారా గ్రామ గ్రామాన మినరల్ వాటర్ ప్లాంట్లు పెట్టి నీళ్ల అందించిన ఘనత వేమిరెడ్డి కుటుంబానికి దక్కుతుందన్నారు. అటువంటి వారి గెలుపుకు కూటమి సభ్యులందరూ త్రికరణశుద్ధిగా కృషి చేస్తారన్నారు. కాసా శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి కోవూరు నియోజకవర్గ అభ్యర్థి ప్రశాంతి రెడ్డిని తప్పనిసరిగా గెలిపించుకోవాలన్నారు. ఆమె గెలిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి పుంజుకుంటుందన్నారు. తమ అధిష్టానం నిర్ణయించిన మేరకు కూటమికి మద్దతిస్తూ పోటీ చేసే వారి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను తప్పనిసరిగా గెలిపించుకుంటామన్నారు.



వీరి గెలుపు అభివృద్ధికి మలుపుని పేర్కొన్నారు. టిడిపి నాయకులు సురా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసినప్పటికీ అవమానకరమైన రీతిలో తనను బయటకు పంపారన్నారు. కానీ చంద్రబాబు నాయుడు తనను హక్కున చేర్చుకొని టిడిపిలో సముచిత స్థానం కల్పించారన్నారు. రాజకీయాలే తెలియని రాజకీయాలే చేయని మనసున్న మారాజులు వేమిరెడ్డి దంపతులని కొనియాడారు. వారి గెలుపుకు కూటములోని పార్టీలన్నీ తప్పనిసరిగా కృషి చేస్తాయన్నారు. జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు ఎన్నో దేవస్థానాలను పునరుద్ధరించారన్నారు. జొన్నవాడ దేవస్థానానికి లెక్కలేనన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించారన్నారు. అటువంటి వారి గెలుపుకు తామంతా కృషి చేస్తామన్నారు. ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ అనివార్య కారణాలతో వైఎస్ఆర్సిపిలోకి వెళ్లినప్పటికీ వేమిరెడ్డి దంపతుల పిలుపుతో తిరిగి మాతృపార్టీలోకి అడుగుపెట్టానన్నారు. వేమిరెడ్డి దంపతులకు గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బత్తల హరికృష్ణ దుగ్గిశెట్టి హరినాథ్ వింజం మహేష్ వింజం రామానాయుడు కత్తి మహేష్ గుత్తా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### అప్పసముద్రం లో 30కుటుంబాలు వైసిపీ లో చేరిక.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండల పరిధిలోని అప్పసముద్రం గ్రామంలో 30కుటుంబాలుటిడిపి నుంచి వైసిపీ యువనేత మేకపాటి అభినవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైసిపీ లో చేరారు.

వారికీ మేకపాటి అభినవ్ రెడ్డి గారు కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిచ్చారు .పార్టీ లో చేరిన వారికీ తగిన ప్రాధన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుపరిచిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో టిడిపి నుంచి భారీగా వైసీపీలో చేరుతున్నట్లు తెలిపారు పేదవారిని అక్కున చేర్చుకుని సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి సుబ్బారెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాగళం ని జయప్రదం చేయండి

### టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి..



**జలదంకి, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణక్రాక గ్రామంలో ఏప్రిల్ 2 నిర్వహిస్తున్న ప్రజాగళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిధిలోని తొమ్మిదో మైలు నుండి బ్రాహ్మణక్రాక వరకు బీకే అగ్రహారం మీదుగా తెలుగుదేశం పార్టీ రోడ్ షో, బహిరంగ సభ జరుగుతుందన్నారు. 9వ మైలు సెంటర్ వద్ద నుండి టిడిపి- బిజెపి- జనసేన ఉమ్మడి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి గా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ మరియు కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి లకి స్వాగతం తెలుపుతూ బ్రాహ్మణక్రాక వరకు రోడ్ షో మీటింగ్ జరుగుతుందని తెలిపారు. మండలం లో అన్ని పంచాయితీ లోని టిడిపి-జనసేన-బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం ను జయప్రదం చేయాలని మధు మోహన్ రెడ్డి కోరారు.

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు.



**విడవలూరు మేజర్ న్యూస్.** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండలంలోని ముదివర్తి గ్రామంలో స్థానిక టిడిపి నాయకుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు పాల్గొన్నారు ముస్లిం సోదరులు ఈ రంజాన్ మాసాన్ని అతి పవిత్రంగా జరుపుకోవడం విశేషమని అలాంటి వేడుకల్లో పాల్గొని ఇఫ్తార్ విందు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు తాము రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తే ముదివర్తిలో ఉన్న షాదీ మంజుల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరుకు చుట్టం చూపుగా వస్తున్న నారాయణ

.. ఎన్నికలకు ముందే నారాయణ ప్రత్యక్షమవుతారు

- టీడీపీ అభ్యర్థులంతా అరువు నేతలే

- వృద్ధులకు పింఛన్ అందకుండా చేస్తున్న ద్రోహి చంద్రబాబు

- 6 నెలల్లో హైవే అండర్ పాస్ నిర్మాణం చేపడతాం

- విజయసాయి రెడ్డి



నెల్లూరు (మేజర్ న్యూస్)నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ ఇక్కడికి చుట్టం చూపుగా వస్తున్నాడని, గతంలో 2019లో వచ్చిన వ్యక్తి 5 సంవత్సరాల తరువాత 2024లో మళ్లీ వచ్చాడని, ఇప్పుడు ఆయనకు ఓటేస్తే మళ్లీ 2029లోనే కనిపిస్తాడని నెల్లూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం నగరంలోని 13 వ వార్డులో పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, స్థానిక కార్పొరేటర్ ఊటుకూరి నాగార్జునతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణ విద్యను వ్యాపారంగా కొనసాగిస్తున్న వ్యక్తి అని అన్నారు. ఆయనకు పోటీగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే అతి సాధారణ వ్యక్తి ఖలీల్ అహ్మద్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిందని అన్నారు. మీ కష్టాల్లో, సమస్యల్లో తోడుంటాడని, నెల్లూరు అభివృద్ధికి అహర్నిశలూ పాటుపడతాడని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నుంచి హెనెల్లూరు పార్లమెంట్ స్థానంతో పాటు, నెల్లూరు రూరల్ కోవూరు, ఆత్మకూరు అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న వ్యక్తులంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అరువు హెతెచ్చుకున్నవారేనని, అలాగే ఉదయగిరి అభ్యర్థి దేశంలోనే ఉండడని, ఆయన ఓ ఎన్ఆర్ఐ అని, కావలి నియోజకవర్గ అభ్యర్థి ఒక పొలిటికల్ జోకర్ అని, కందుకూరి అభ్యర్థి కేవలం డబ్బు ప్రాధాన్యత గానే టికెట్ ఇచ్చారని అన్నారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న ప్రతి ఒక్కరూ జగన్ పార్టీ జెండా మోసిన వారేనని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దనే పింఛన్ అందిస్తున్న నేపధ్యంలో ఓర్వలేని తనంతో ఎన్నికల నెపంతో ఫిర్యాదు చేయించి, ఆ సేవల నుంచి వాలంటీర్లకు దూరం చేసి వృద్దులకు, అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న వారికి చంద్రబాబు తీరని ద్రోహం చేశాడని మండిపడ్డారు. వలంటీర్ సేవలు ప్రజలకు దూరం చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేసాడని అన్నారు. రెండు నెలల పాటు గ్రామ వార్డు సెక్రటేరియట్ లకు వెళ్లి పెన్షన్ తీసుకోవడంలో లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు.

**వైఎస్సార్సీపీ హయాంలోనే వార్డు అభివృద్ధి**

13 వ వార్డులో వైఎస్సార్సీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో విద్యుత్ సబ్ స్టేషన్, హెపేలు ప్రాంతాల్లో పార్కులు నిర్మించినట్లు తెలిపారు. హెతెలాగే ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేశామని, 1200 కుటుంబాలకు పైగా మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేశామని, రజకుల కోసం దోబీ ఘాట్ ఏర్పాటు చేశామని, యూహెచ్సీ, స్మశానవాటిక ఏర్పాటు చేసామని అన్నారు. 70 శాతం రోడ్లు వైఎస్సార్సీపీ హయాంలోనే నిర్మించినట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. స్థానికులకు ప్రమాదాలకు దారితీస్తూ ప్రధాన సమస్యగా మారిన హైవే వద్ద అండర్ పాస్ నిర్మాణం 6 నెలల్లోనే చేపడతామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేస్తామని దోమల బెడద లేకుండా చేస్తామని అన్నారు. యువత కోసం బాజ్ మేళాలు ఏర్పాటు నిర్వహిస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమం కొనసాగించేందుకు ఎంపీగా తననూ, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను ఓటు వేసి గెలిపించాలని కోరారు.నెల్లూరు పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ నెల్లూరు అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయసాయి రెడ్డిని బహుమతిగా పంపించారని, ఆయన ఆధ్వర్యంలో నెల్లూరు అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. ఒక సామాన్యుడనైన తనకు ఎమ్మెల్యేగా అబ్యర్థిగా నిలబెట్టడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. 13 వ వార్డులో జగనన్న పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని అన్నారు. హెఎంపీ, ఎమ్మెల్యేలుగా విజయసాయి రెడ్డిని, తననూ గెలిపించాలని కోరారు.

## సోమిరెడ్డి పోటీ గెలుపు కోసం కాదు... చందాల కోసం



నెల్లూరు (మేజర్ న్యూస్) సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, వరిగొండ పంచాయతీ, రావూరు వారి కండ్రిగ గ్రామం నుండి మంత్రి కాకాణి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి పోసల భాస్కర్, అంజి బాబు లతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 70 కుటుంబాలు చేరాయి. సోమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వారు 3 రోజులు తిరిగేసరికి సోమిరెడ్డి ని భరించలేక తిరిగి వైసిపిలో చేరుతున్నారని మంత్రి కాకాని వ్యాఖ్యానించారు. సోమిరెడ్డి పోటీ చేసేది గెలుపు కోసం కాదని.. చందాలు దండుకోవడం కోసమేనని సొంత పార్టీ నేతలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి కాకాని విమర్శలు సంధించారు. సోమిరెడ్డికి సర్వేపల్లి లో 2019 ఎన్నికలలో వచ్చిన ఓట్లలో సగం ఓట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.

# వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం కక్షపూరిత ధోరణి

తెలుగుదేశం పార్టీ దురాగతలకు చమరగీతం

- 18వ డివిజన్లో ఇంటింటా ఎన్నికల

ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



నెల్లూరు (మేజర్ న్యూస్) ప్రతి నెల ఒకటో తేదీన టంఛన్ గా ఉదయం 6 గంటలకే పింఛన్ అందించే వాలంటీర్లపై టీడీపీ విష ప్రచారం చేస్తూ కక్షపూరిత ధోరణి అవలంభిస్తుందని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఉదయం 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ టి అశోక్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వతాతలు, వికలాంగులకు సకాలంలో ఎటువంటి అవినీతి లేకుండా పింఛన్లు అందించే వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశంపార్టీ కోర్టుకు, ఈసీకి ఫిర్యాదు చేయడం దుర్మార్గపు చర్య అని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల వ్యాఖ్యానించారు. త్వరలోనే తెలుగుదేశం పార్టీ దురాగతాలకు ప్రజలు చమరగీతం పాడడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిళ మొయిల్ల గౌరీ, జే సి ఎస్ దారా వంశీ, మారం రెడ్డి కుమార్ రెడ్డి రామకృష్ణారెడ్డి, ఎద్దాల వెంకటేశ్వర్లు రెడ్డి, పుట్టా విజయ్ కుమార్ రెడ్డి, పఠాన్ బాబు, షబీర్, అంకయ్య, ఖాదర్, సీనయ్య పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కోటంరెడ్డి





నెల్లూరు (మేజర్ న్యూస్)నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 17వ డివిజన్ పార్థసారథి నగర్ లో ఆదివారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 ఏళ్లుగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తికి మించి కృషి చేశానన్నారు. మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడు ప్రజాపక్షమేనని అధికారం కోసం పాకులాడే వ్యక్తిని కాను. 16 నెలల అధికారాన్ని వదులుకొని బయటకు వచ్చానన్నారు. మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అలాగే నెల్లూరు రూరల్ శాసనసభ్యునిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు మరియు టిడిపి నాయకులు పార్థసారథి చిన్న,ఉప్పు చెంచురామయ్య, ఊటుకూరు దత్తాత్రేయ, గుంజి శ్రీనివాసులు, ఊటుకూరు ముద్దుకృష్ణ, పంట్ర%శీ%గి అజయ్, వల్లం .విజయ్ కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న...

## వైసీపీ యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి



జలదంకి, మేజర్ న్యూస్ :-పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జలదంకి మండలం లోని బ్రాహ్మణ క్రాక అగ్రహారం మసీదులో ముస్లీం సోదరులతో కలసి ఉదయగిరి వైసీపీ యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం మత పెద్దలు, మైనారిటి నాయకులు దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనల చేశారు.అనంతరం ఉదయగిరి వైసీపీ యువనేతమేకపాటి అభినవ్ రెడ్డి ముస్లీంలతో కలసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్నంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కఠోర ఉపవాసదీక్షలు ఉన్న ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని, మిగిలిన ఉపవాసదీక్షలను కూడా ముస్లీం సోదరులు ఇదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేసేలా చూడాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, జడ్పీటిసి శివ లీలమ్మ, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, కేశవరం సర్పంచ్ రావివి ప్రసాద్ నాయుడు,వైఎస్ఆర్సిపి నాయకులు చేవూరి శ్రీనివాసులు రెడ్డి, సరే శేషారెడ్డి, గుమ్మడి రమేష్, వల్లం రెడ్డి నరసారెడ్డి,పసుపులేటి ప్రసాద్,బాబుల్ రెడ్డి,కుందూరి సురేష్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.